epaper.samayamdaily.net APTEL/2006/18267

STV SAMAYAM

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



సంపుటి : 18 సంచిక : 254 ఎడిటర్ : విక్రం కుమార్ శుక్రవారం 23, మే 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5


## దిల్లీలో భారీ ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర

- భగ్నం చేసిన నిఘా సంస్థలు

**మే 22, సమయం న్యూస్:** దిల్లీ: పహల్గాం ఘటన కంటే కొన్ని వారాల ముందే దిల్లీలో భారీ ఉగ్రదాడికి పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు తాజాగా బయటికొచ్చింది. నేపాల్ గూఢచారితో ఐఎస్ఐ పన్నిన ఈ కుట్రను మన నిఘా సంస్థలు సీక్రెట్ ఆపరేషన్‌తో భగ్నం చేశాయి. భారత సాయుధ దళాలకు సంబంధించిన రహస్య పత్రాలు, కీలక ప్రదేశాల ఫొటోలను సేకరించడం కోసం పాక్ ఐఎస్ఐ తమ గూఢచారిని నేపాల్ మీదుగా దిల్లీకి పంపించినట్లు ఈ ఏడాది జనవరిలో ఇంటెలిజెన్స్ ఏజెన్సీలకు సమాచారం

**తరువాయి 2లో**






## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి
# ఎన్ని నిధులైనా ఇస్తాం

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

**మే 22, సమయం న్యూస్, హైదరాబాద్, కరీంనగర్ బేగంపేట, కరీంనగర్ సంక్షేమ విభాగం, గిర్మాజీపేట(వరంగల్):** తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధికి ఎన్ని రూ.వేల కోట్ల నిధులైనా ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. పలు కొత్త రైల్వే లైన్లకు, స్టేషన్లకు భూములు అవసరమని, వేగంగా భూసేకరణ చేయాలని

**తరువాయి 2లో**

## ఐదు లక్షల మందికి
## రాజీవ్ యువవికాసం

- నాలుగేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో భట్టి విక్రమార్క

**మే 22, సమయం న్యూస్, హైదరాబాద్:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువవికాసం పథకం కింద జూన్ 2న మంజూరు పత్రాలను ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ పథకం కింద రూ.9 వేల కోట్లతో చేపడుతున్న ఈ పథకానికి ప్రభుత్వం రూ.6,250 కోట్లను సబ్సిడీగా ఇస్తోందన్నారు. పథకాన్ని విజయవంతం చేసేందుకు బ్యాంకులు సహకరించాలని, ప్రతీబ్యాంకు నోడల్ అధికారులను నియమించి సమన్వయం చేయాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు నిరుడు వడ్డీ లేకుండా రూ.20,000 కోట్లకు పైగా రుణాలిచ్చామని, రానున్న నాలుగేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల

**తరువాయి 2లో**




## మిస్ వరల్డ్ టాలెంట్ ఛాంపియన్
# ఇండోనేసియా సుందరి



- శిల్పకళా వేదికపై పోటాపోటీగా సాగిన నైపుణ్య ప్రదర్శనలు
- జానపద గీతానికి నృత్యంతో

**మే 22, సమయం న్యూస్, హైదరాబాద్:** తమ ప్రతిభాపాటవాలను మిస్ వరల్డ్ పోటీదారులు చాటుకున్నారు. పోటాపోటీగా నైపుణ్యాలను ప్రదర్శించారు. గురువారం శిల్పకళా వేదికగా జరిగిన మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలేలో 24 దేశాల అందగత్తెలు పోటీపడగా ఇండోనేసియా

**తరువాయి 2లో**

## ఎన్‌కౌంటర్ మృతుల్లో
# ఐదుగురు తెలుగువారు

- 14 మంది మహిళలు..
- మొత్తం 27 మృతదేహాలు నారాయణపుర్‌కు తరలింపు
- మృతి చెందిన జవాన్ల సంఖ్య రెండుకి చేరిక

**2లో**




## పహల్గాం ఘటన..
## మళ్లీ నోరు పారేసుకున్న పాక్ ప్రధాని!

**మే 22, సమయం న్యూస్,** పహల్గాం ఉగ్రదాడి ఘటన దురదృష్టకరమంటూనే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మళ్లీ నోరు పారేసుకున్నారు. 1971 యుద్ధం నాటి ఓటమికి తాము ప్రతీకారం తీర్చుకున్నామంటూ అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. భారత్ పాక్ మధ్య ఇటీవల నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రమాదకర మలుపు తీసుకొని ఉండేదన్నారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో ముజఫరాబాద్‌లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ''పహల్గాం ఘటన దురదృష్టకరం. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు ఏ క్షణంలోనైనా తీవ్ర రూపం దాల్చే పరిస్థితులు కనిపించాయి'' అని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని కోరినా భారత్ దాన్ని తిరస్కరించిందన్నారు. పహల్గాం ఘటనపై అంతర్జాతీయ స్థాయి

**తరువాయి 2లో**





## కీర్తిచక్ర...
## రాంగోపాల్‌నాయుడు

- ధైర్య సాహసాలతో ఉగ్రవాదులను మట్టుబెట్టిన సిక్కోలు వాసి
- రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కార ప్రదానం

**మే 22, సమయం న్యూస్, సంతబొమ్మాళి:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మేజర్ మల్లా రాంగోపాల్‌నాయుడికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీర్తిచక్ర పురస్కారాన్ని ప్రదానం చేశారు. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం గ్యాలంట్రీ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఈ పురస్కారాన్ని అందించారు. 2023 అక్టోబరు 26న ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని

**తరువాయి 2లో**

## మన దళాలు పాకిస్థాన్‌ను
# మోకాళ్లపై నిలబెట్టాయి

- *ఆ దేశ వైమానిక స్థావరాలను మన వాయుసేన ధ్వంసం చేసింది*
- *రాజస్థాన్ పర్యటనలో మోదీ*
- *నా రక్తనాళాల్లో ప్రవహించేది రుధిరం కాదు.. సిందూరం: ప్రధాని*
- *18 రాష్ట్రాల్లో 103 అమృత్ భారత్ స్టేషన్లు వర్చువల్‌గా ప్రారంభం*



**మే 22, సమయం న్యూస్ , జైపుర్:** సిందూరం గన్ పౌడర్‌గా మారితే పర్యవసానం ఎలా ఉంటుందో ప్రపంచంతో సహా శత్రువులకు అర్థమయిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'తన రక్తనాళాల్లో ప్రవహిస్తున్నది రుధిరం కాదు.. సిందూరమని' భావోద్వేగంగా తెలిపారు. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయంటూ భద్రతా దళాలపై ప్రశంసలు కురిపించారు. ఇకపై పాక్ పాల్పడే ప్రతి ఉగ్రదాడికి ఆ దేశానికి భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. పహల్గాం ముష్కరదాడికి ప్రతిగా

**తరువాయి 2లో**

# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ప్రాజెక్టు భారాస ప్రభుత్వ తీరు కారణంగా ఐదారేళ్లు ఆలస్యమైందని, త్వరలోనే వీటి పనులు చేపడతామని చెప్పారు. అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలన్నారు. అమృత్ భారత్ పథకం కింద రాష్ట్రంలో పునరభివృద్ధి చేసిన బేగంపేట (హైదరాబాద్), కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లను ప్రధాని మోదీ గురువారం రాజస్థాన్‌లోని బీకనేర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ మూడు సహా దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు. దీన్ని పురస్కరించుకుని బేగంపేట రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'అభివృద్ధి పనులను తక్కువ చేసి చూపుతూ 'ఎక్స్'లో విమర్శలు చేసే మాజీ మంత్రి కేటీఆర్ నిజాలను గ్రహించాలి. ఎంఎంటీఎస్ రెండో దశ ఏడెనిమిదేళ్ల ఆలస్యానికి భారాస పాలకులే కారణం. అవసరమైతే కాజీపేటలో రూ.580 కోట్లతో కోచ్‌ల ఉత్పత్తి తయారీ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ చేసిన భూమిపూజ, తెలంగాణలో కేంద్రం చేస్తున్న రైల్వే అభివృద్ధి వివరాలతో ఆయనకు లేఖ పంపుతా. రాష్ట్రవ్యాప్తంగా నూతన రైల్వే ప్రాజెక్టులు, ఇప్పటికే ఉన్నవాటిని విస్తరించేందుకు రూ.80 వేల కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రధాని మంజూరు చేసిన కొమురవెల్లి స్టేషన్ నిర్మాణం పూర్తి చేసి.. దసరాకు మల్లన్న భక్తులకు స్టేషన్‌ను అంకితం చేస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే అభివృద్ధిని గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రసంగంలో విమర్శించారు. యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ రైల్వేలైన్‌కు త్వరలోనే భూసేకరణ చేస్తామని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని చెప్పారు. బేగంపేట స్టేషన్ పునరభివృద్ధిని చూసి నమ్మలేకపోతున్నానని, ఎయిర్‌పోర్టును తలపించేలా ఉందని ప్రశంసించారు.

* **అంతర్జాతీయ ప్రమాణాలతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్లు**
- **శ్రీనివాసవర్మ**

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రైల్వేస్టేషన్లను 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. వరంగల్ రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వేకు జంక్షన్ పాయింట్‌గా ఉన్న కాజీపేట స్టేషన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. మెట్రో రెండో దశ నిర్మాణ పనులకు సంబంధించి రూ.24,500 కోట్ల ప్రతిపాదనను కేంద్రం ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి, బస్వరాజు సారయ్య, ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల మందికి
# రాజీవ్ యువవికాసం

(మొదటిపేజీ తరువాయి)

రుణసాయం అందిస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "చదువుకున్న నిరుద్యోగ యువత మేధస్సును వ్యాపార.. ఉత్పత్తి రంగాల్లో వినియోగించి.. జీడీపీ వృద్ధికి ఊతమిలా రాజీవ్ యువ వికాస పథకం చేపట్టాం. గతంలో యువతకు స్వయంఉపాధి రుణాలకు 70 శాతం రుణం, 30 శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడది రివర్స్ (30 శాతం రుణం, 70 శాతం సబ్సిడీ) అయింది. రూ.8 లక్షల కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాసం పథకం వాటా 0.2 శాతం మాత్రమే. గిరిజనుల అభ్యున్నతి కోసం రూ.12,600 కోట్లతో ఇందిరా సౌరగిరి జలవికాసం ప్రారంభించాం. ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకులు ఉదారంగా రుణాలివ్వాలి. రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధికి స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం" అని భట్టి తెలిపారు.

**వ్యవసాయ రంగానికి రూ.1,62,946 కోట్ల రుణసాయం**

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 202526 ఆర్థిక సంవత్సరంలో రూ.1,62,946 కోట్ల మేరకు రుణసాయం అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఎస్ఎల్‌బీసీ తెలిపింది. 202425 లక్ష్యం కంటే ఇది 7.16 శాతం ఎక్కువని వెల్లడించింది. పంట రుణాల కింద నిరుటికంటే 3.4 శాతం ఎక్కువగా రూ.93,884 కోట్లు, దీర్ఘకాలిక రుణాల కింద రూ.45,659 కోట్లు (గతేడాదికంటే 38.96 శాతం ఎక్కువ), వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.7251 కోట్లు (నిరుటికంటే 19.96 శాతం ఎక్కువ) రుణసాయం అందిస్తామని తెలిపింది. గురువారం హైదరాబాద్‌లో 45వ త్రైమాసిక నివేదికను విడుదల చేసింది.

* తెలంగాణ 202425లో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.60,477 కోట్లు పెరిగి, మొత్తం డిపాజిట్లు రూ.8,40,430 కోట్లకు చేరుకున్నాయి. అన్ని బ్యాంకుల్లో అప్పులు రూ.10,81,361 కోట్లుగా నమోదయ్యాయి.
* 202425లో బ్యాంకులు రూ.73,105 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలను పంపిణీ చేసి, వార్షిక లక్ష్యాల్లో 80.52% సాధించాయి.
* వ్యవసాయ అనుబంధ, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు పెట్టుబడి రుణంగా రూ.64,241 కోట్లను పంపిణీ (104.87%) చేశాయి.
* 202425లో ప్రాధాన్యరంగం కింద బ్యాంకులు రూ.580 కోట్ల విద్యారుణాలు, రూ.3,433 కోట్ల గృహరుణాలు ఇచ్చాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.1,21,343 కోట్లు పంపిణీ (93.60%) చేశాయి.
* ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద రూ.13,472 కోట్లు మంజూరు చేసి 97.37% లక్ష్యాన్ని సాధించాయి" అని ఎస్ఎల్‌బీసీ నివేదిక వెల్లడించింది.

# ఎన్‌కౌంటర్ మృతుల్లో ఐదుగురు తెలుగువారు

చర్ల : ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లా సరిహద్దు అబూజ్‌మడ్ అడవుల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ చీఫ్ నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్ సహా 27 మంది మావోయిస్టుల మృతదేహాలను గురువారం జిల్లా కేంద్రానికి తరలించారు. జోరున కురుస్తున్న వర్షం.. తీవ్ర ఇబ్బందుల నడుమ సైనిక హెలికాప్టర్లో జిల్లా కేంద్రానికి తీసుకువచ్చి.. పోస్టుమార్టం నిర్వహించారు. వారి గుర్తింపు పూర్తిచేశారు. మృతుల్లో కేశవరావు సహా ఐదుగురు తెలుగువారు కాగా.. మొత్తం మృతుల్లో 14 మంది మహిళలు ఉన్నారు. ఎదురుకాల్పుల ఘటనలో మృతి చెందిన జవాన్ల సంఖ్య రెండుకి చేరింది. జవాన్లు రమేశ్ హేమ్లా, కోట్లూరాం కొర్రంల పార్థివదేహాలకు ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయశర్మ నివాళులర్పించారు. నంబాల కేశవరావుపై వివిధ రాష్ట్రాలు ప్రకటించిన రివార్డు మొత్తం రూ.10 కోట్లు ఉన్నట్లు ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్ వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఏపీకి చెందిన నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్, సజ్జా నాగేశ్వరరావు ఎలియాస్ జంగు (రాష్ట్ర జోనల్ కమిటీ సభ్యుడు), తెలంగాణకు చెందిన సంగీత, భూమిక, బూర రాకేశ్ ఎలియాస్ యుగేంద్ర ఎలియాస్ వివేక్ ఉన్నారు. నంబాల అంగరక్షకులైన రోషన్ ఎలియాస్ టిప్పు, రాజు ఓయం ఉన్నారు.

# పహల్గాం ఘటన.. మళ్లీ నోరు పారేసుకున్న పాక్ ప్రధాని!

(మొదటిపేజీ తరువాయి)

దర్యాప్తునకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. మే 7న పాక్, పీవోకేలోని ఉగ్రమూకల శిబిరాలను సైన్యం నేలమట్టం చేసింది. అనంతరం మే 8 నుంచి మూడు రోజుల పాటు సరిహద్దు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతూ.. పదే పదే కవ్వింపు చర్యలకు దిగడంతో భారత సైన్యం దీటుగా బదులిచ్చింది. భారత సైన్యం దాడుల్లో తీవ్రంగా నష్టపోయిన పాకిస్థాన్.. చివరకు కాల్పుల విరమణ ఒప్పందానికి రావడంతో సరిహద్దుల్లో పరిస్థితి సద్దుమణిగింది.

# మిస్ వరల్డ్ టాలెంట్ ఛాంపియన్ ఇండోనేసియా సుందరి

(మొదటిపేజీ తరువాయి)



భామ మోనికా కేజియా సెంబిరింగ్ పియానో వాయిస్తూ.. పాటపాడుతూ మైమరిపించి మొదటి స్థానంలో నిలిచారు. రెండో స్థానంలో మిస్ కామెరూన్ ఇస్సే ప్రిన్సెస్ నిలవగా, ఇటలీ భామ చైరా ఎస్పోసిటీ.. తన బ్యాలే నృత్యంతో ఆకట్టుకుని మూడో స్థానం సాధించారు. గురువారం సుమారు మూడు గంటల పాటు హైదరాబాద్ శిల్పకళావేదికలో అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. పోటాపోటీగా సాగిన ఆటపాటలు అందరినీ అలరించాయి. స్ వరల్డ్ టాలెంట్ ఫైనల్ ఈవెంట్స్‌లో మిస్ నైజీరియా వరల్డ్ చేసిన ఇండో ఆఫ్రికన్ డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది. శ్రీలంక భామ ఆ దేశ సంప్రదాయ నృత్యంతో అలరించారు. ఐస్ స్కేటింగ్‌తో అద్భుత విన్యాసాలు చేసిన మిస్ నెదర్లాండ్స్ ప్రత్యేకంగా నిలిచారు. చెక్ రిపబ్లిక్ సుందరీమణి పియానో ద్వారా చక్కటి సంగీతాన్ని వినిపించారు. మిస్ బ్రెజిల్ తన అభిరుచి అయిన కథల గురించి 'ఐ లవ్ స్టోరీస్' అనే అద్భుత గీతం పాడి ఆకట్టుకున్నారు. అర్జెంటీనా సుందరి అర్బన్ డ్యాన్స్‌తో అలరించగా.. ఫ్లోర్ డాన్స్‌తో మైమరిపించిన ఎస్టోనియా సుందరీమణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అర్బన్ డ్యాన్స్ మూవ్‌మెంట్స్‌తో మిస్ అర్జెంటీనా ఆకట్టుకున్నారు. వేల్స్ కంటెస్టెంట్.. సీపీఆర్ ఎలా చేయాలో వినూత్నంగా ప్రదర్శించారు. ఆస్ట్రేలియా అందగత్తె తన పాటతో అందర్నీ మైమరిపించారు. కెన్యా పోటీదారు డీజే ప్రదర్శనతో ఉర్రూతలూగించారు. చివరగా.. ఇరవై నాలుగు మంది సుందరీమణులు.. 'రానూ బొంబయికి రానూ..' అంటూ తెలుగు జానపద గీతానికి అద్భుతంగా డ్యాన్స్ చేసి మైమరిపించారు.

**నేడు హెడ్ టూ హెడ్ ఫైనల్..**

పోటీల్లో భాగంగా శుక్రవారం ట్రైడెంట్ హోటల్‌లో హెడ్ టూ హెడ్ ఫైనల్ జరగనుంది. టీహబ్‌లో రెండురోజుల పాటు నాలుగు గ్రూపులకు చెందిన అందాల భామలు తమ ప్రదర్శనలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో తదుపరి రౌండ్‌కు ఎంపికైన వారు హెడ్ టూ హెడ్ ఫైనల్‌లో పాల్గొంటారు.

# మన దళాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా 22 నిమిషాల్లో తొమ్మిది భారీ ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశామని వెల్లడించారు. ఆ చర్య ద్వారా మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను రాజస్థాన్‌లోని బీకానేర్‌లో గురువారం మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని ప్రసంగించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం రాజస్థాన్‌లో రూ.26 వేల కోట్లతో చేపట్టనున్న వేర్వేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

**'22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం'**

"ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేశాం. పహల్గాం ఘటనకు జవాబుగా 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం. భారత్‌లో రక్తపుటేర్లు పారించినవాళ్లను ముక్కలు ముక్కలు చేశాం. ఉగ్రదాడికి భారత్ స్పందన ప్రతీకార క్రీడకాదు.. న్యాయానికి కొత్త రూపం. సమర్థ భారత రౌద్ర రూపం. ఉగ్రదాడి జరిగితే, మన సమాధానం ఇలాగే ఉంటుంది. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి జవాబే దక్కుతుంది. పాక్‌తో వాణిజ్యంలేదు..చర్చలు లేవు. ఒకవేళ చర్చలంటూ జరిగితే అది పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌పైనే. దాయాది దేశపు అణు ముప్పు బెదిరింపులకు దేశం జడుసుకునేది లేదు..ఉగ్రదాడి జరిగితే కోలుకులేని విధంగా సమాధానం ఇస్తాం. ఎప్పుడు ఎలా దెబ్బకొట్టాలో సైన్యం చూసుకుంటుంది. ఉగ్రవాదులను, వారిని ప్రోత్సహించేవారిని ఒకటిగానే భావిస్తాం. మనదేశానికి చెందిన న్యాయబద్ధమైన నీటి వాటాలో ఒక చుక్క కూడా పాకిస్థాన్ పొందలేదు. ఉగ్రవాదులను ఎగుమతి చేస్తున్నంతకాలం మన పొరుగుదేశం ప్రతి పైసాను అడుక్కోవల్సిందే. సీమాంతర ఉగ్రవాదానికి దాయాది దేశం మద్దతు తెలిపినంత కాలం ఆ దేశంతో కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందాన్ని మనం సుప్తచేతనావస్థలోనే ఉంచుతాం.

**మోదీ ఉన్నారనేది పాక్ మరిచిపోయింది'**

పాక్ ఎప్పుడూ మనతో నేరుగా యుద్ధం చేయలేదు. చేస్తే ఓటమి పాలవుతామని ఆ దేశానికి తెలుసు. అందుకే దొంగదెబ్బ తీయడానికి ఉగ్రవాదాన్ని ఎంచుకుంది. ఇక్కడ మోదీ ఉన్నారనే సంగతి మరిచిపోయినట్టుంది. రాజస్థాన్‌లోని వైమానిక స్థావరాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నించింది. కానీ, రాజస్థాన్ ఎయిర్‌బేస్‌ను పాకిస్థాన్ క్షిపణులు తాకలేకపోయాయి. మన వాయుసేన పాక్‌లోని ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది" అని మోదీ పేర్కొన్నారు.

**'గతం కంటే ఆరు రెట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం'**

"ఇక్కడికి కర్ణిమాత ఆశీస్సులు తీసుకుని వచ్చా. గత 12 ఏళ్లుగా దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించే మహాయజ్ఞం జరుగుతోంది. గతంలో కంటే ఆరు రెట్లు ఆధికంగా మౌలిక సదుపాయాలపై ఖర్చు చేస్తున్నాం. కశ్మీర్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. గతంలో రైల్వేస్టేషన్లు ఎలా ఉండేవి, ఇప్పుడెలా ఉన్నాయో ఆలోచించండి. అమృత్ భారత్ స్టేషన్లను ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిర్మించాం. ఈ రైల్వే స్టేషన్లకు ప్రజలే యజమానులు. శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలదే" అని మోదీ చెప్పారు.

# దిల్లీలో భారీ ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

అందింది. కేంద్ర సంస్థలతో కలిసి దిల్లీ పోలీసులు సీక్రెట్ ఆపరేషన్ ప్రారంభించారు. అప్పటికే ఆ గూఢచారి అన్సారుల్ మియాన్ అన్సారీ దిల్లీకి చేరుకొని కొన్ని మిలిటరీ డాక్యుమెంట్లను సంపాదించాడు. ఫిబ్రవరి 15న దిల్లీలో అతడిని అరెస్టు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నేపాల్ మీదుగా పాకిస్థాన్‌కు తిరిగివెళ్లేందుకు అన్సారీ ప్రయత్నిస్తుండగా పోలీసులకు చిక్కాడు. అన్సారీకి సాయం చేసిన రాంచీకి చెందిన అజామ్ అనే వ్యక్తిని కూడా పట్టుకున్నారు. వీరిద్దరూ పాక్‌లోని ఐఎస్ఐ హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు గుర్తించారు. అనంతరం వీరిద్దరి తిహాడ్ జైలుకు తరలించి విచారించారు. ఈ విచారణలో ఐఎస్ఐ గూఢచర్యం చేసే నెట్‌వర్క్ గురించి అన్సారీ కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. నేపాల్‌కు చెందిన ఇతడు ఖతార్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా ఐఎస్ఐకు చెందిన ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతడు అన్సారీని పాకిస్థాన్‌కు తీసుకెళ్లాడు. అక్కడ అతడికి కొన్ని రోజుల పాటు శిక్షణ ఇచ్చి దిల్లీ పంపించినట్లు విచారణలో తేలింది. అనంతరం అజామ్‌తో కలిసి మిలిటరీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని సేకరించినట్లు అన్సారీ దర్యాప్తులో అంగీకరించినట్లు సమాచారం.

# కీర్తిచక్ర... రాంగోపాల్‌నాయుడు

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం వచ్చింది. జమ్మూలోని కుప్వారా జిల్లాలో తోటి సైనికులతో కలిసి రాంగోపాల్ సోదాలు ప్రారంభించారు. అక్కడ ఇళ్లలో నక్కిన ఐదుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురిని పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో రాంగోపాల్ కాల్చి చంపారు. మరొక ఉగ్రవాది తప్పించుకున్నాడు. అతని కోసం వెతుకుతుండగా రాంగోపాల్ బృందంపై ఐదో ఉగ్రవాది గ్రెనేడ్ విసిరాడు. దాని నుంచి చాకచక్యంగా తప్పించుకుని అతడిని మట్టుబెట్టి ఆపరేషన్ ముగించారు. రాంగోపాల్ చూపిన ధైర్యసాహసాలను పరిగణనలోని తీసుకుని... గతేడాది 'కీర్తిచక్ర' పురస్కారానికి ఎంపిక చేశారు.

# ఆర్థికసాయం కోరేందుకు... పెట్టుబడులు తెచ్చేందుకు..

* **దిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు**
* **ఏడుగురు కేంద్ర మంత్రులతో భేటీ నేడు**

దిల్లీ: రాష్ట్రానికి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు, నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు గురువారం రాత్రి దిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకూ హోంమంత్రి అమిత్‌షా సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఉదయం 10 గంటలకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషీ, 11 గంటలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, మధ్యాహ్నం 12 గంటలకు జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఒంటి గంటకు కేంద్ర శాస్త్ర సాంకేతిక వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్రసింగ్, 3 గంటలకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, సాయంత్రం 4 గంటలకు అమిత్‌షా, రాత్రి 9 గంటలకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, రైల్వే శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్‌లను సీఎం చంద్రబాబు కలవనున్నారు. గ్రీన్‌ఎనర్జీ, ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ ఉత్పత్తుల తయారీ, ఏరోస్పేస్ హబ్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ అమలుకు సహకారం, రాష్ట్రానికి మెరుగైన ఆర్థిక సాయం, ఎలక్ట్రానిక్స్, ఐటీ పరిశ్రమల ఏర్పాటులో సహకారం, కొత్త క్రిమినల్ చట్టాల అమలు గురించి చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున అందుకు కేంద్రం తరఫున సహకారం అందించాలని చంద్రబాబు కోరనున్నారు. సాగునీరు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఆర్థికంగా, అనుమతుల పరంగా వేగంగా చేయూతను ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నారు. పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలనూ కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించనున్నారు. దిల్లీ చేరుకున్న చంద్రబాబుకు తెదేపా ఎంపీలు స్వాగతం పలికారు.



* **నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం రేపు**

భారత్ మండపంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శనివారం జరిగే నీతి ఆయోగ్ పాలకమండలి 10వ సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సమావేశం ఉంటుంది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, అడ్మినిస్ట్రేటర్లు పాల్గొంటారు. మోదీ అధ్యక్షోపన్యాసం తర్వాత అన్ని రాష్ట్రాల సీఎంలకూ మాట్లాడే అవకాశం కల్పిస్తారు. వికసిత్ రాష్ట్రం, వికసిత్ భారత్ 2047, పారిశ్రామిక ప్రోత్సాహకం, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో తయారీ, సేవా రంగాలను ప్రోత్సహించేందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడం, హరిత ఇంధనం, సర్క్యులర్ ఎకానమీలో కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవడం గురించి చర్చిస్తారు.



## సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట మే 22(సమయం న్యూస్): అంబర్ పేట నియోజకవర్గం నల్లకుంట డివిజన్‌లోని సంజయ్ గాంధీ నగర్‌లో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుల పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. అమృత, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

* కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి

శివంపేట్ మే 22 (సమయం న్యూస్) : శివంపేట్ మండలం కొంతాన్ పల్లి గ్రామంలో కుల్ల యాదయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజాసేవకుడు, ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల కర్ణాకర్ రెడ్డి తన సొంత నిధులనుండి 5000 రూపాయలను మృతి చెందిన కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగం దేవలింగం, జంగం భూమలింగం,కుల్ల వెంకటేష్, కుల్ల శ్యామ్ ,కుల్ల కుమార్,కుల్ల కర్ణాకర్ ,బ్యాగరి నాగరాజు, బ్యాగరి లక్ష్మణ్, కుల్ల అనిల్ ,కుల్ల బాలకృష్ణ, కాలకంటి నర్సింలు,కుల్ల అరుణ్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

జిన్నారం, మే 22, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన గోపి (36)మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఈ విషయమై కాలనీ వాసులు ఆనంద్ కృష్ణారెడ్డి ని కాలువగా మృతుని కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపి కుటుంబం చాలా పేద కుటుంబం అని, ఇంట్లో పనిచేసే వాడు మృతి చెందడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు, తనకు తోచిన సమయాన్ని ఆ కుటుంబానికి చేశానని ఆయన తెలిపారు.



**వికారాబాద్ జిల్లా: కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామములో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.మోహన్ రెడ్డి పర్యవేక్షించారు. వరి ధాన్యం ని ఆరబెట్టి తాలు లేని మంచి ధాన్యం ను సెంటర్ కు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శంకర్ రాథోడ్ మండల వ్యవసాయ అధికారి జి తులసి, ఎ ఈ ఓ అశ్విని, సెంటర్ ఇంచార్జీలు,రైతులు పాల్గొన్నారు.**

## వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సబ్-కలెక్టర్ తనిఖీ

* "వుమెన్ ఫర్ ట్రీస్" కార్యక్రమంలో కిట్ పంపిణీ

బోధన్ పట్టణం, మే 22, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో ఉన్న 12.22 MLD వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ బోధన్ పట్టణానికి తాగునీరు ఎలా శుద్ధి



చేయబడుతోందో, శుద్ధి ప్రక్రియలో ఉన్న సాంకేతికతను నిషితంగా గమనించారు. వారు నీటి పంపిణీ వ్యవస్థకు సంబంధించిన పూర్తి



సమాచారాన్ని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను, వాటి పరిష్కారానికి అవసరమైన మార్గాలపై చర్చ జరిగింది. మున్సిపల్ ఇంజనీర్ మరియు వాటర్ వర్క్స్ సిబ్బంది ఈ అంశాలపై సబ్‌కలెక్టర్ కు సమగ్ర సమాచారం అందించారు. తర్వాత, జూనియర్ కళాశాల మైదానంలో అమృత్ మిత్ర కార్యక్రమం కింద నిర్వహించబడుతున్న "వుమెన్ ఫర్ ట్రీస్" కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పాల్గొని మహిళలతో మాట్లాడి, వారు చేస్తున్న కృషిని అభినందించారు. స్వయం సహాయ సమూహాలకు (SHG) చెందిన మహిళా కార్మికులకు తయారీ కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది.

## అంబర్ పేట లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అంబర్ పేట, మే, 22(సమయం న్యూస్) : హనుమాన్ జయంతి సందర్భంగా అంబర్ పేట ప్రేమ్ నగర్ గురువారం శ్రీ వీరా అభయాంజనేయ స్వామి సహిత శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఉదయం నుండి అభిషేకం, ఆకు పూజ, సింధూర పూజ, ముఖ ద్వారము దగ్గర పూజ, మన్యుసూక్త పంచసూక్తములచే హోమం నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం, మహా హారతి నీరాజనం తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమము జరిగింది. సాయంత్రం రథోత్సవం విదోత్యవం సేవ ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం గుప్త, బాల్ రెడ్డి, ధన్ రెడ్డి, కిషన్ గుప్తా , భాస్కర్ రెడ్డి , ఎన్.బి. రమేష్, రవీందర్ గుప్తా, జూలూరు తిరుపతి



గుప్తా , ప్రేమ్ దాస్, సత్యనారాయణ, సి.హెచ్. యాదగిరి , లింగయ్య , ఆలయ అర్చక బృందం ఆలయ ప్రధాన అర్చకులు శృంగారం లక్ష్మణాచార్యులు, శృంగారం ఆచార్యఆత్రేయ, శివాలయ అర్చకులు యాయవారం శశిధర్ శర్మ, శ్రీరామ సేవకులు, శ్రీరామ భక్త భజన మండలి, హనుమాన్ వాలంటీరిస్ బాల హనుమాన్ సేన బృందం, విశ్వ భారతి యూత్ అసోసియేషన్, హిందూ వాహిని బృందం మరియు ప్రేమ్ నగర్ అంబర్ పేట్ భక్త జన బృందం పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ జోన్ లో పర్యటించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, మే 22( సమయం న్యూస్) : ఎల్ బి నగర్ జోన్ లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోన్ లోని సరూర్ నగర్ సర్కిల్ లో పలు ప్రాంతాలలో పలు పనులు కమీషనర్ పరిశీలించారు. కమీషనర్ వెంకటేశ్వర్ కాలనీ కి వెళ్లగా ఆ కాలనీకి చెందిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కమిషనర్ ను కలిసి కాలనీ కి సంబంధించి సమస్యలను వివరించగా వెంటనే పరిష్కరించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. గడ్డిఅన్నారం డివిజన్ లో బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వల్లభ్ నగర్ లో వాటర్ లాగింగ్ పాయింట్ ను కమిషనర్ పరిశీలించారు. కమీషనర్ వెంట జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్.ఈ అశోక్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.







## గిడ్డంగులను సందర్శించిన కలెక్టర్

* బియ్యం నిల్వలను వేగంగా తరలించాలని ఆదేశం

నిజామాబాద్, మే 22 (సమయం న్యూస్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల మార్కెట్ కమిటీ గిడ్డంగులతో పాటు గుండారం శివారులోని స్టేట్ వేర్ హౌజ్ కార్పొరేషన్ కు చెందిన గిడ్డంగులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. గోడౌన్లలో బియ్యం నిల్వలు, ధాన్యం బస్తాలను భద్రపరుస్తున్న తీరును గమనించారు. ఎన్ని రైస్ మిల్లుల నుండి ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిగిన బియ్యం నిల్వలు గోడౌన్లకు చేరాయి, ఇంకా ఎన్ని నిల్వలు రావాల్సి ఉంది, వాటి నాణ్యత పరిశీలన, లాటింగ్ ప్రక్రియలను ఎలా నిర్వహిస్తున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, బియ్యం, ధాన్యం నిల్వలను గిడ్డంగులకు వేగవంతంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో బియ్యం, ధాన్యం బస్తాలు తడిసిపోకుండా యుద్ధప్రాతిపదికన వాటిని గోడౌన్లకు తరలించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్లలో లీకేజీలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా సరిపడా సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఆయా గిడ్డంగులలో అందుబాటులో ఉన్న స్థలం పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాలని, బియ్యం, ధాన్యం బస్తాల తరలింపు సమయంలో వర్షాల వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. కాగా, గిడ్డంగుల వద్ద బియ్యం నిల్వలను అన్లోడింగ్ చేయించడంలో కాంట్రాక్టర్ అలసత్వ వైఖరిని గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు కాంట్రాక్టరుపై నిబంధనలకు అనుగుణంగా చర్యలకు సిఫార్సు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ సెక్రెటరీ అపర్ణ, గోడౌన్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తొలి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

* అదనపు కలెక్టర్ కదిరవన్ పలని

హైదరాబాద్ మే22(సమయం న్యూస్) : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త మాదరి భాగ్యరెడ్డి వర్మ అని హైదరాబాద్ అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదరి భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళిత సమాజోద్ధరణ, అంటరానితనం, మహిళల బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారని జోగిని వ్యవస్థను తొలగించడానికి పాటుపడ్డారని అన్నారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల ఉపసంచాలకులు డాక్టర్ రమేష్, డిటిడబ్ల్యూఓ ఆర్. కోటజి, ఎస్ఈఎం జ్యోతి, లా ప్రొటెక్షన్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కుషాయిగూడ ఏసీపీగా వై. వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

కాప్రా, కుషాయిగూడ నూతన సహాయ పోలీస్ కమిషనర్ గా యాట. వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న మహేష్ డిజీపీ కార్యాలయానికి, గద్వాల్ డీఎస్పీగా పనిచేస్తున్న వై. వెంకట్ రెడ్డిని కుషాయిగూడ ఏసీపీగా బదిలీ అయ్యారు. గతంలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఏసీపీగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో నేరాలను అదుపు చేస్తామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తామనీ, ప్రజల భాగస్వామ్యంతో మెరుగైన పోలీసింగ్ అందిస్తామని స్పష్టం చేశారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

* ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.
* జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ మే22 (సమయం న్యూస్) : నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధిక తూకం తో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఏ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సివిల్ సప్లై డి ఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించాలి

: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, మే 22 (సమయం న్యూస్) : భాగ్యరెడ్డి వర్మ స్పూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. స్వర్గీయ భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని పురస్కరించుకొని గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేశారని, బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పిన మహనీయుడు అని అన్నారు. ఆయన బాల్య వివాహాలు అరికట్టడం, బాలికల విద్య, మద్యనిషేధం లాంటి అనేక కార్యక్రమాల పై ప్రజలను చైతన్యవంతం చేశారని, ఆయన సేవలు ప్రజలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్ రావు, అడిషనల్ కమిషనర్ లు వేణు గోపాల్, గీతా రాధిక, యాదగిరి రావు, అడిషనల్ సిసిపి వెంకన్న, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఆర్ఓ మహమ్మద్ మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

గుమ్మడిదల, మే 22, సమయం న్యూస్ : గ్రామ గ్రామాన ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం, గుమ్మడిదల మండలాలలో గురువారం ఉదయం నుండి హనుమాన్ మందిరాలలో అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, ఊరేగింపు కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం, వావిలాల, మాదారం గ్రామాలలో జైశ్రీరామ్ అనే నినాదంతో పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాలలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులను రోడ్డు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తోగుట మే 22 (సమయం న్యూస్) : మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి. తోగుట లో జీలుగా విత్తనాల కోసం రోడ్డెక్కిన రైతులు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుట లో జీలుగ విత్తనాల కోసం రైతులు రైతు వేదిక వద్ద రోడ్డుపై రాస్తారోకో చేశారు. రైతులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొని ఆయన మాట్లాడారు. రోహిణి కార్తె వొస్తున్నా సకాలంలో జీలుగ, జనుము విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మండలానికి 200 బస్తాలు వొస్తే రైతులకు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ముందస్తు సమాచారం లేకుండా విత్తనాలు పంపిణీ చేస్తున్నారని, చివరి గ్రామాల రైతులకు అందడం లేవన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రూ: 1100 వొచ్చే పచ్చి రొట్ట విత్తనాలను నేడు రూ: 2200 వరకు పెంచడం రైతులపై భారం మోపడమే అవుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అందించడంలో, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైంద న్నారు.. ఎరువులు, విత్తనాల కోసమే కాదు చివరకు జీలుగ, జనుము విత్తనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.. రైతులు ఆందోళన చేస్తుండటంతో మండల వ్యవసాయధికారి మోహన్ అక్కడికి రైతులను సముదాయించే



ప్రయత్నం చేయగా రైతులు ఆయనను నిలదీశారు.. రైతులకు సరిపడే విత్తనాలు ఎందుకు అందిస్తాలేరని ప్రశ్నించారు. రెండు రోజుల్లో అందరికి విత్తనాలు అందిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. విత్తనాలు అందని రైతులకు ముందస్తుగా టోకెన్లు అందించారు. ఆందోళన కార్యక్రమం లో మండలం లోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.





## కొడంగల్ పురపాలక సంఘం పరిధిలో అమృత్ మిత్ర కార్యక్రమము లో భాగంగా నిర్వహించిన విమెన్ ఫర్ ట్రీస్

సమయం న్యూస్, మే 22, కోడంగల్: కార్యక్రమములో పాల్గొన్న కొడంగల్ మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్. స్వయం సహాయక సంఘ సభ్యుల ద్వారా మొక్కలు నాటుట మరియు వాటి సంరక్షణ బాధ్యతల గురించి వివరించడం జరిగింది. మొక్కలు నాటి వాటి బాగోగులు చూసుకునే బాధ్యత కూడా మహిళా సంఘ సభ్యులదే అని అందుకు గాను అట్టి స్వయం సహాయక సంఘానికి ఆర్థిక సహకారం కూడా అందిస్తామని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మెప్మా పట్టణ సమన్వయ అధికారి ఎం.వెంకటేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ భరత్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాజేశ్వరి, మెప్మా రిసోర్సు పర్సన్లు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జమ్మికుంట-రైల్వే స్టేషన్ ను "అమృత్ భారత్"లో చేరుస్తాం

* కరీంనగర్-హుసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం
* కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా
* ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
* ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం

కరీంనగర్, మే 22 సమయం న్యూస్ : తమ ప్రభుత్వ హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయనడానికి కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమృత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే



పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నామని, వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషదాయకమని అన్నారు.

* ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుందని తెలిపారు. ప్రధాని మోదీ ముందుచూపుతో మన దేశంలో రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నాయని,
* మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు... 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టామని, ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు.
* కరీంనగర్ రైల్వే స్టేషన్కు .రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేశామని, ఎయిర్పోర్టును తలపించే విధంగా లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్ ఫారం షెల్టర్ ఏర్పాటు చేశామని వివరించారు.
* వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించామని, 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కోరానని, సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదని అన్నారు. ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక హంగులతో రైల్వే స్టేషన్లను ఆధునికరించడం ఎంతో అవసరం అన్నారు. తాను ఎంపీగా ఉన్న సందర్భంలో కరీంనగర్ రైల్వే స్టేషన్ కోసం కృషిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ నుండి తిరుపతికి నడుస్తున్నరైలు వారానికి రెండుసార్లు మాత్రమే ఉందని, ఈ రైలును కనీసం వారానికి నాలుగు రోజులు నడపాలని కోరారు. అదేవిధంగా కరీంనగర్ నుండి అత్యధికమంది ముంబై, షిరిడి వెళుతుంటారని, వారి అవసరాల దృశ్య కరీంనగర్ నుండి ఆ ప్రాంతాలకు రైలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు చిన్న మైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.గోపాలకృష్ణన్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ లెవల్ శిక్షణ కార్యక్రమం పరిశీలించిన డీఈఓ శ్రీనివాస్ రెడ్డి



తోగుట మే 22 (సమయం న్యూస్) : ఈరోజు ఉదయం మండలం లోని జిల్లా పరిషత్ గుడికందులలో జరుగుతున్న తొగుట మండల స్థాయి ఉపాధ్యాయుల మూడవరోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషగణిత భావనలను కృత్యాధార పద్ధతిలో పిల్లలకు నేర్పేందుకు నూతన బోధనా పద్ధతులను మరియు సాంకేతికను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు.ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఏఐ టెక్నాలజీ ఉపయోగించి విద్యా బోధన జరపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన ఉపాధ్యాయులు ఉన్నారు అదే విధంగా ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ కంప్యూటర్ విద్య నోట్ బుక్స్ రీడింగ్ కార్నర్ శారీరక విద్య, లైబ్రరీ విశాలమైన పాఠశాల ఆవరణ మొదలగు అనేక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటాయని తెలిపారు. ఎంఈఓ నరసయ్య గారు మాట్లాడుతూ ఇట్టి శిక్షణను అందరూ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి , ఎస్ఆర్పి జి సత్యనారాయణ , ఆర్పీలు రామచంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి వెంకట నరసింహులు, రాములు, అమరేందర్ రెడ్డి, శంభా రెడ్డి , శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## అకాల వర్షం రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది

* **సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి.**

తోగుట మే 22 (సమయం న్యూస్) : తొగుట మండలంలోని గుడికందుల కాన్గల్,తుక్కాపూర్,రాంపూర్, తోగుట కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చివరి దశకు వచ్చిన సమయంలో అకాల వర్షాలు కురవడం చాలా దురదృష్టకరమని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు బాసటగా నిలువాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్లర్లకు తగిన సూచనలు చేస్తూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.తడిసిన ధాన్యం రైస్ మిల్లులో దించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని రైతులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ శ్రీధర్,నాయకులు చింత బైరారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఉప్పల్, తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించండి

* **ప్రజల ఇబ్బందులు తీర్చండి..**
* **కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లిన వెలిచాల రాజేందర్ రావు**
* **కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో వెలిచాల రాజేందర్ రావు**
* **కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి హాజరు..**

కరీంనగర్, మే 22 సమయం న్యూస్ : గురువారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 25.85 కోట్లతో పునరాభివృద్ధి చేసిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కరీంనగర్లో జరిగిన రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమానికి



ముఖ్య అతిథిలుగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రైల్వే శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి వినతి పత్రం అందజేశారని, ఈ విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకొని, ఈ అభ్యర్థనకు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరారని తెలిపారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి, ఉప్పల్ రైల్వే బ్రిడ్జి కంప్లీట్ అయ్యేలా, తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి త్వరితగతిన పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ని రాజేందర్ రావు కోరారు. రైల్వే బ్రిడ్జిల నిర్మాణ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి దృష్టికి రాజేందర్ రావు తీసుకొచ్చారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకొని, ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు తీర్చాలని రాజేందర్ రావ్ కోరారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్లలో తెలంగాణ నుండి కరీంనగర్ , వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభించుకోవడం రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కరీంనగర్ ప్రజలు రైల్వే శాఖ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. గతంలో కరీంనగర్ ఎంపీగా పని చేసిన పొన్నం ప్రభాకర్ కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారని గుర్తు చేశారు. నాడు యూపీఏ ప్రభుత్వ హయంలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దడానికి ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా రైల్వే శాఖ అధికారులు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.



## సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ కుటుంబానికి సిఐటియు ఆర్థిక సహాయం

కాల్వ శ్రీ రాంపూర్ మే 22 (సమయం న్యూస్) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబానికి కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతి పల్లి గ్రామంలో తన ఇంటి వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గురువారం 32,600/ రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, సింగరేణి గని కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పర్స సత్యనారాయణ 10వ వర్ధంతిని పురస్కరించుకొని సేవ కార్యక్రమంలో భాగంగా కార్మికులు, ఉద్యోగుల నుండి సేకరించిన నిధిని ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా బందెల రాజశేఖర్ కి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,,, బందెల రాజశేఖర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, అనంతరం కార్మిక వర్గ దినపత్రికలైన ప్రజాశక్తి నవ తెలంగాణ లో సుదీర్ఘకాలం పాత్రికేయునిగా పనిచేశారని, ఇలాంటి కామ్రేడ్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహకారం అందించడం బాధ్యతగా భావించామని, సిఐటియు కార్మిక వర్గ పోరాటాలు, ఉద్యమాలు తోపాటు ఇలాంటి ఆపదలు సంభవించినప్పుడు తనవంతుగా సహాయ సహకారాలు అందించే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సిఐటియు జిల్లా కమిటీ చేసిన ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

: **మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

హైదరాబాద్ మే 22:(సమయం న్యూస్) భాగ్యరెడ్డి వర్మ దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసి దళిత వైతాళికుడిగా ప్రసిద్ధిగాంచారని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. భాగ్యరెడ్డి 137వ జయంతి ని పురస్కరించుకొని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 19061933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన



ఆశయాల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు...

* **ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.**

వెల్దుర్తి మే22,(సమయం న్యూస్) : నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా వెల్దుర్తి మండలంలోని కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని గురువారం వెల్దుర్తి మండల తాహసిల్దార్,ఆర్ ఐ నర్సింగ్ యాదవ్,తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధిక తూకం తో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో , తహసిల్దార్,ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, మరియు సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.





## బీజేపీ నాయకుడు మల్లెపూల గంగాధర్ హఠాన్మరణం

* **బీజేపీ నాయకుల పరామర్శ**

బోధన్ పట్టణం, మే 22, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రంగర్ గల్లీకి చెందిన బీజేపీ పట్టణ మాజీ ఉపాధ్యక్షులు మల్లెపూల గంగాధర్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన ఆకస్మిక మరణం పార్టీ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. పార్టీ కోసం ఎనలేని సేవలు చేసిన గంగాధర్ మృతికి పలువురు నాయకులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, గంగాధర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కలిగించారు. బోధన్ బీజేపీ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పార్టీ నేతలు పేర్కొన్నారు. వారి వెంట జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ కుర్రోళ్ల శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, మండల అధ్యక్షులు సీర్పా సుదర్శన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్, బోధన్ బీజేవైఎం అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్, కందికట్ల వాసు, గంగుల శ్రీకాంత్, నిమ్మ శ్రీను, భూమయ్య, బిల్లా

epaper.samayamdaily.net
సమయం
APTEL/2006/18267





## 120 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పూర్తి

*** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మే22 ( సమయం న్యూస్) : జిల్లాలోని 490 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ముందుగా .. కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేసి... తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతం గా కొనుగోలు జరపడం... ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు. ఈరోజు వరకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.22 లక్షల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను అదనంగా సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట జిల్లాకు మరో 50 లారీలను సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉంచామని చెప్పారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30వెయ్యి మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలను పూర్తిగా ముగించినట్టు తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

## శ్రీ మారుతి మందిరంలో ఘనంగా వైశాఖమాస హనుమాన్ బ్రహ్మోత్సవం

బోధన్ పట్టణం, మే 22, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో వైశాఖ మాస సందర్భంగా హనుమాన్ జయంతోత్సవ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం గురువారం ఉదయం నుండి స్వామివారి మూల విరాట్ కి, ఉత్సవ మూర్తికి పంచామృతాలతో, ఫలాలతో, సింధూర పూజ తామ్ర పత్రాలతో, పుష్పకుసుమాక్షదలతో అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతి నీరాజనాలను, వస్త్రాలంకరణను తదితర విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండేటి శంకర్, కమిటీ సభ్యుల ఆదేశానుసారం ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ వేదమంత్రోచ్చరణ చే అఖిలభారత



హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులచే, అయ్యప్ప స్వామి భక్తులు సురా బత్తుల శ్రీనివాస్, బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ఆధ్వర్యంలో ఈ విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో భిన్నకాలాల్లో హనుమంతుని జయంతోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. తెలంగాణాలో సాధారణంగా చైత్ర పౌర్ణమినాడు జన్మోత్సవ బ్రహ్మోత్సవాలు జరుపుకుంటారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని పున్నూరు గ్రామంలో వైశాఖ మాసంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారనీ, అందులో భాగంగా నేడు ఈ కార్యక్రమాన్ని మారుతి మందిరంలో నిర్వహించడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మధు మహారాజ్, హనుమాన్ గురుస్వాములు కన్నయ్య, రాజు, మారుతి, బోదు శేఖర్, నవీన్, శ్రీకాంత్, తదితర భక్తులు ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

రాష్ట్ర బాలాల హక్కుల పరిరక్షణ చైర్మెన్ సీతా దయాకర్ రెడ్డి

వికారాబాద్ మే 22( సమయం న్యూస్): మారు మూల గ్రామాలలో ఉన్నటువంటి పిల్లలకు బాల్య వివాహాలపై అవగాహన కలిపిస్తు న్యాయం జరిగేలా చూడాలనే ఉద్దేశ్యం తో "బాల అదాలత్" కార్యక్రమాన్ని జిల్లా లో మొట్ట మొదటి సారిగా చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మెన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. గురువారము మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి "బాల అదాలత్" కార్యక్రమం పై బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడము జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లోపిల్లల సమస్యలు మరియు బాల్య వివాహాలను అరికట్టేందుకు పిల్లలకు వారి తల్లిదండ్రులకుప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పూర్తి అవగాహనా కలిపించాలని, జిల్లాలో రెవెన్యూ ,పోలీస్, విద్యా, ఆరోగ్య, వెల్ఫేర్, అన్ని శాఖల సమన్వయముతో ముందు కెల్లాలని, జూన్ నెలలో బాల అదాలత్ కార్యక్రమము ఉంటుందని, అందుకు అందరు అధికారులు ముందస్తు ప్రణాలికల తో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి వచ్చే నెలలో మూడో వారంలో నిర్వహించబోయే "బాల అదాలత్ కార్యక్రమం" గురించి కమిషన్ చైర్పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి వివరించారు. పిల్లలకుఆరోగ్యము మరియు విద్య ముఖ్యమైనవనీ, వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వాటి నివారణకు తదుపరి కార్యాచరణ మరియు బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇక్కడ సమన్వయంతో ఈ కార్యచరణ రూపొందించుకోవాలని, బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతం చేయాలని కమిషన్ సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లాలో ఐ సి డి ఎస్ మరియు బాలల పరిరక్షణ విభాగం సేవలు గురించి జిల్లా సంక్షేమ అధికారిని జయసుధ పవర్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. జిల్లాలోని అనాధ పిల్లలకు



ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చేలా చూడాలని కలెక్టర్ గారికి కమిషన్ సభ్యులు అపర్ణ కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొంరాస్ పెట్ మండలాన్ని పై లేట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, వైకల్యం గల పిల్లలను గుర్తించి , చికిత్స కు గుర్తించడం జరిగిందని కమిషన్ సబ్యులకు వివరించారు. పాక్సో మరియు బాల్య వివాహ బాధిత బాలికలకు ప్రత్యేక గృహము ,వసతి సదుపాయాలుకల్పించే విదంగా చూడాలని కోరారు. గ్రామాలలో ఉండే అలాగే విద్య హక్కు చట్టంపై మరియు ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వెంకటేశం కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమం పై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే నెల మూడోవారంలోకార్యక్రమం కార్యచరణ సిద్ధం చేసుకోవాలని వివిధ శాఖల అధికారులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించారు. తదుపరి జిల్లా లోని శిశు గృహమును కమీషన్ సబ్యులు సందర్శించి , అక్కడి వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు అపర్ణ, చందన , సరిత, వచన్ కుమార్, వందనగౌడ్, ప్రేమలత అగర్వాల్,అదనపు కలెక్టర్ సుధీర్, , సి డబ్ల్యూ సి చైర్మన్ వెంకటేశం,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు ,జిల్లా బాల పరిరక్షణ విభాగం అధికారులు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి, మరియు భరోసా సిబ్బంది , బి ఆర్ బి కోఆర్డినేటార్ , సి డి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత

శివంపేట్ మే 22 (సమయం న్యూస్) : మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ ఈటల రాజేందర్ గారిని వారి నివాసములో, శ్రీ గురు పీఠం పౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ , హనుమకొండ నియోజకవర్గం వడ్డేపల్లి కార్పొరేటర్ శ్రీ దాస్యం అభినవ్ భాస్కర్, భారతీయ జనతా పార్టీ నాయకులు ఈటెల రాజేందర్ గారిని కలిసి శాలుతో సత్కరించి, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహా స్వామి గురుపరంపర దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట, ఆది వృక్షాల పంచవటి, మరియు శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాశిష్టాన్ని తెలియజేసి జూన్ 5 న జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమమునకు రావలసిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది. ఇటెల రాజేందర్ స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని చెప్పారు.

## లోతట్టు కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టండి

**: వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి 55, 56వ డివిజన్ లలో క్షేత్రస్థాయి పర్యటనలు...**

వరంగల్ కార్పొరేషన్ మే22( సమయం న్యూస్) : వర్ష కాలంలో లోతట్టు కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని 56 వ డివిజన్ జవహర్ నగర్ నాలా పోచమ్మ గుడి ప్రాంతం గోపాల్ పూర్ చెరువు తో పాటు 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ ప్రాంతాల్లో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయిలో నాలా ల్లో చేపట్టనున్న డిసిల్టింగ్ ప్రక్రియను పరిశీలించారు.



ఈసందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని నాలాలలో పూడిక తొలగింపు ప్రక్రియ చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని జవహర్ నగర్ పోచమ్మ గుడి ప్రాంతంలో గల నాలాపై భాగం లో ఫుట్ ఓవర్ బ్రీడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆ ప్రాంతం లో జంగిల్ క్లియరెన్స్ చేసి చెట్లు నాటాలన్నారు. హైడ్రా తరహాలో నగరం లో వాడ్రా రానుందని తదుపరి ఎఫ్ టి ఎల్ జోన్ లోని ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ తరపున ఈ ప్రాంతం లో డిసిల్టింగ్ చేపట్టి శానిటేషన్ వారిచే శుభ్రం చేయించడం జరుగుతుందని నగరం ముంపుకు గురికాకుండా నగరం లోని నాలా లలో డీసిల్టింగ్ చేపట్టాలని వడ్డేపల్లి మత్తడి నుండి వచ్చే నాలా జవహర్ నగర్ వద్ద ముంపుకు గురికాకుండా చూడాలని స్థానికుల కోరిక మేరకు గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో క్లీనింగ్ చేపట్టిన తర్వాత ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ లో పర్యటించే క్రమం లో స్థానికులు పలు సమస్యలను మేయర్ ఎమ్మెల్యే ల దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు కాలనీ వాదులు ఐక్యం గా ఉండాలని వీరి కోరిక మేరకు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తారని కార్పొరేషన్ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు కు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ కుమార్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డి ఈ లు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏ ఈ లు సతీష్ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు





శివ్వంపేట డిసెంబర్ 22 (సమయం న్యూస్) : మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ. సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

## ఎడిటర్ల సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా ఫిరోజ్ ఖాన్ ఎన్నిక

ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికలు గురువారం జిల్లా కేంద్రం లోని సాక్షర దిన పత్రిక కార్యాలయంలో జరిగాయి. ఇందులో సంఘం సభ్యులు ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యక్షుడు అమృత్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ కోశాధికారి సత్య నారాయణ, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బి. సందేశ్ సయ్యద్ కరీం, డివిఆర్ ఆంజనేయులు, సయ్యద్ ఖమర్, రాజు రాథోడ్ లను ఎన్నుకున్నారు. ఎడిటర్ల లక్ష్యాలైన పత్రికా స్వేచ్ఛ, ఎడిటోరియల్ నాణ్యత, సభ్యుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. ఎన్నిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడిందని సంఘం నిర్వాహకులు, గౌరవ అధ్యక్షులు ఎలుగు లింగాన తెలిపారు. కార్యవర్గం సంఘం యొక్క లక్ష్యాలను మరింత బలోపేతం చేయడానికి, పత్రికా రంగంలో నూతన ఒరవడిని సృష్టించడానికి కృషి చేస్తుందని నూతన అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ అన్నారు. మీడియా సంప్రదింపుల కోసం: ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్ల సంఘం కార్యాలయం సాక్షర దిన పత్రిక విద్యానగర్ ఆదిలాబాద్.



epaper.samayamdaily.net
సమయం
APTEL/2006/18267
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



# రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...**




సూర్యాపేట, మే 22 (సమయం న్యూస్) : రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఈనెల 25 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పరిశీలించి పూర్తి చేయాలని కేటగిరి వైజ్ గా రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 25 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారుల జాబితాను అందజేయాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ 2 నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందుగాను పూర్తి స్థాయిలో అధికారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇడి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్డీఎం బాపూజీ, డిప్యూటీ సీఈఓ శిరీష, మెప్మా పీడీ రేణుక, మత్స్యశాఖ అధికారి నాగయ్య, డి డబ్ల్యు ఓ నరసింహారావు, డిటిడిఓ శంకర్, dmwo జగదీష్ రెడ్డి, యస్సిఅభివృద్ధి అధికారి దయానందరాణి, సర్వే అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంవిఐ ఏ ఆదిత్య, ఆడిట్ అధికారి శ్యామ్ సుందర్ ప్రసాద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కరాల్లో మంచినీటి సరఫరా కోసం ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు

కాళేశ్వరం మే22 (సమయం న్యూస్): సరస్వతి పుష్కరాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, వారి అవసరాల్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సరఫరా కోసం గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్) ప్రత్యేక చర్యలు తీసుకుంది.

**ముఖ్య ఏర్పాట్లు ఇలా ఉన్నాయి:**

చలి వేంద్రాలు: మొత్తం 18 చలి వేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటి ద్వారా భక్తులకు తాగునీరు అందించబడుతుంది.

**ట్యాంకర్ల ద్వారా సరఫరా:**

4 పెద్ద ట్యాంకర్లు ఉపయోగించి నీటి సరఫరా నిర్వహించబడుతుంది.

వాటర్ ట్యాంక్స్: 2 స్టోరేజ్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయబడ్డాయి. వీటి ద్వారా 1,20,000 నీటి సామర్థ్యం నిరంతరం నీటి సరఫరా జరుగుతుంది. మంచినీటి కాన్లు ద్వారా 12 ప్రాంతాల్లో ద్వారా తాగునీటి సరఫరా కల్పించబడుతుంది.

గల్పర్స్: 7 గల్ఫ్ ర్స్ ద్వారా మరుగుదొడ్ల మురుగు తరలిస్తున్నారు. ఈ ఏర్పాట్లన్నీ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల పర్యవేక్షణలో ఈ చర్యలు అమలు చేయబడుతున్నాయి. అధికారుల విజ్ఞప్తి: భక్తులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, నీటి వృథా లేకుండా జాగ్రత్త వహించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మొత్తం 107 మంది ఆర్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

# ఆకాల వర్షా ల కు ప్రజలకు ఇబ్బందులు
# తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

* **ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి**
* **ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలి**
* **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబ బాద్ మే 22(సమయం న్యూస్) : ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, సంబధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్యస్థానంలోనే ఉండాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మండల కేంద్రం, గ్రామ స్థాయిలో ఎలాంటి పరిస్థితలైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉండన్నారు. జిల్లాలో గత ఏడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, మిగిలిన కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోళ్లు చేసి రవాణా వేగంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లా స్థాయి అధికారులను ధాన్యం కొనుగోళ్ల, రవాణాపై ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలని, గ్రామ, మున్సిపల్ పరిధిలలో పక్కా సమాచారం సేకరించాలని అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల్లో భాగంగా జిల్లాలో (41) నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సెగ్రిజేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు, ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెంట్ దామోదర్ రెడ్డి, ఏంపిడిఓలు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

# సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



కాళేశ్వరం మే22( సమయం న్యూస్) : 8 రోజుల పాటు వైభవంగా కొనసాగిన సరస్వతి పుష్కరాలు రానున్న నాలుగు రోజుల పాటు మరింత విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ పేర్కొన్నారు. గురువారం ఈఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఈఓ మహేష్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, గత 7 రోజుల కాలంలో జరిగిన పుష్కరాల నిర్వహణ పట్ల అభినందించారు. వచ్చే నాలుగు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో ముందస్తుగా అన్ని విభాగాలతో సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రత, వైద్యం, రవాణా, తాగునీటి, పారిశుధ్యం, వర్షాలు వల్ల విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. అవసరమైన చోట అదనపు అధికారులు, సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పుష్కరాల్లో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



# అణగారిన వర్గాల తొలి వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ

ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

రాయపోల్ : భారతదేశ చరిత్రలో అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన తెలంగాణ తొలి దళిత కిరణం భాగ్యరెడ్డి వర్మ అని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం కేంద్రంలో భాగ్యరెడ్డివర్మ 137 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తూ తోటి సమాజంతో ఆత్మగౌరవంగా జీవించడానికి నడుం బిగించిన మహనీయులు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. సామాజిక న్యాయం కోసం తొలి పునాది రాయి వేసి తన ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసిన మహా నాయకులు, హైదరాబాద్ దక్కన్ పీఠభూమి పుత్రుడు తొలి దళిత కిరణ మాదిరి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. హైదరాబాద్ లోని ఇసామియ బజార్ లో మాదరి రంగమాంబ వెంకయ్యలకు 22 మే 1888 లో భాగ్యరెడ్డి వర్మ జన్మించారు. ఆయన దళిత అణగారిన వర్గాల తొలి సూర్యుడై ఆత్మగౌరవ పోరాటానికి పునాది వేశారు. దేశంలో అణగారిన వర్గాల సమానత్వం కోసం వివిధ ప్రాంతాలలో పోరాటాలు చేస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, డా.బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులతో కలిసి పని చేసిన గొప్ప నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. దళితుల కోసం పని చేస్తూనే సమాజంలో దురాచారాలైన మద్యపాన నిషేధం, బాల్య వివాహాల వ్యతిరేక పోరాటం, జోగిని వ్యవస్థ రద్దు చేయాలని, సమాజంలో మూఢనమ్మకాలు తొలగించడానికి ఆయన వంతు కృషి చేశారు. ప్రధానంగా నిజాం ప్రభుత్వ హాయంలో ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్న సమయంలో బాలికల కోసం ప్రత్యేకంగా 1924 వ సంవత్సరంలో 26 తెలుగు మీడియం పాఠశాలలో ప్రారంభం చేసిన గొప్ప త్యాగశీలి మాధురి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. నేటి దళిత, బహుజనుల అందరూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇమ్రాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి ఆసుపత్రిని సందర్శించిన ఇంటర్నేషనల్ థర్డ్ వైస్ ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ డైరెక్టర్




బోధన్ పట్టణం, మే 22, సమయం న్యూస్ : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320D ఆధ్వర్యంలో, నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రి ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన కెన్యా దేశానికి చెందిన ఇంటర్నేషనల్ థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ డా. మనోజ్ షా, జైన, విశిష్ట అతిథిగా విచ్చేసిన ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డా. జి.బాబురావు సందర్శించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ బోధన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వారు పరిశీలించి ప్రశంసించారు. 202324 సంవత్సరానికి డిస్ట్రిక్ట్ ఎక్సలెన్స్ అవార్డులను ఉత్తమ సేవలు అందించిన లయన్స్ సభ్యులకు లయన్ డా. మనోజ్ షా చేతుల మీదుగా ప్రదానం చేశారు. గత 25 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక రంగాల్లో ప్రజలకు సేవలందిస్తూ విశేష గుర్తింపు పొందింది. క్లబ్ కార్యకలాపాలను అతిథులు ఆసక్తిగా వీక్షించి ప్రశంసించారు. డా. మనోజ్ షా మాట్లాడుతూ, "బోధన్ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు చారిత్రాత్మకంగా నిలుస్తాయి," అని అన్నారు. ఈ హాస్పిటల్లో అధునాతన పరికరాలతో వైద్యం అందిస్తున్నారని, ఇక్కడి పరికరాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఉపయోగించేవి ఇక్కడ ఉన్నాయని, వీటిని చూసి మేము గర్వపడుతున్నామని అన్నారు. బోధన్ లయన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో నిలవడానికి ఇక్కడ లయన్స్ బృందం చేసే సేవలే కారణమని మీ బృందాన్ని చూస్తే చాలా గర్వంగా ఉందని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాలని భవిష్యత్తులో ఇంత ముందుకు తీసుకువెళ్లి ప్రజలకు మంచి సేవ చేయాలని కోరారు. హెలెన్ కిల్లర్ 100 సంవత్సరాల ఉత్సవాన్ని ఇక్కడ నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. నేను కెన్యాదేశస్థుడైనప్పటికీ పూర్వీకులు భారతీయులేనని, అందుకు నేను గర్వపడుతున్నానని అన్నారు. లయన్ డాక్టర్ జి.బాబురావు మాట్లాడుతూ, "లయన్స్ కంటి ఆసుపత్రి నాలుగు కేంద్రాల్లో విస్తరించి, సంవత్సరానికి 2 లక్షల మందికి పైగా రోగులకు వైద్యం అందించడం, 12,000 శస్త్ర చికిత్సలు నిర్వహించడం గొప్ప విషయం," అని తెలిపారు. అతిథులను లయన్స్ క్లబ్ బోధన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెన్యా, భారతదేశ జాతీయ గీతాలను ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు లక్ష్మి, బసవేశ్వరరావు, నరసింహారెడ్డి, కొడాలి కిషోర్, యార్లగడ్డ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లే ఆఫ్స్‌కు ముంబయి ఇండియన్స్ ..
# ఆరో టైటిల్ అంటూ నీతా అంబానీ సిగ్నల్



ఐపీఎల్ 2025 ఆరంభంలో పేలవ ప్రదర్శన చేసిన ముంబయి ఇండియన్స్ గొప్పగా పుంజుకుని ప్లే ఆఫ్స్‌కు చేరింది. వరుసగా ఆరు విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చిన ఆ జట్టు.. తాజాగా దిల్లీ క్యాపిటల్స్‌పై గెలిచి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం 16 పాయింట్లతో ఉన్న ముంబయి మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచి ఇతర సమీకరణాలు కలిసొస్తే టాప్ 2లో కూడా నిలుస్తుంది. ఈ మ్యాచ్‌ను ముంబయి జట్టు యజమాని నీతా అంబానీ వాంఖడే స్టేడియానికి వచ్చి వీక్షించారు. దిల్లీపై గెలుపుతో ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు కావడంతో నీతా అంబానీ సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ముంబయి ఇండియన్స్ ఆరో టైటిల్ సాధించబోతోంది అనే అర్థం వచ్చేలా ఓ సిగ్నల్ ఇచ్చారు. ఆరు చేతి వేళ్లను చూపిస్తూ ఆరో కప్ కొట్టడానికి సిద్ధమవుతున్నట్లు హింట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక టైటిల్స్ సాధించిన తొలి జట్టు ముంబయి ఇండియన్సే. ఇప్పటివరకు ఆ జట్టు ఐదుసార్లు (2013, 2015, 2017, 2019, 2020) ఛాంపియన్‌గా నిలిచింది. 2023లో చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలిచి ముంబయి రికార్డును సమం చేసింది. ఈ ఏడాది ముంబయి మరోసారి ఛాంపియన్‌గా నిలిస్తే 6 టైటిళ్లు సాధించిన మొదటి జట్టుగా చరిత్ర సృష్టించనుంది. ఈ సీజన్‌లో హార్దిక్ సేన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో

## ఐపీఎల్ నా జీవితాన్ని మార్చేసింది

దిల్లీ: ప్రస్తుత ఐపీఎల్ తన జీవితాన్ని మార్చేసిందని దిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండర్ విప్రాజ్ నిగమ్ అన్నాడు. గొప్ప ఆటగాళ్లతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం ద్వారా ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని తెలిపాడు. ''జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. ఐపీఎల్‌తో చాలా విషయాలు మారాయి. పెద్ద ఆటగాళ్లు, సీనియర్ క్రికెటర్లతో కలిసి ఆడటం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఇవన్నీ నాకు కొత్త అనుభవాలు. నేను నేర్చుకున్న విషయాల్ని ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తా. వేలం పాటలో దిల్లీ క్యాపిటల్స్ నన్ను ఎంపిక చేసుకున్నప్పుడు.. అంతకుముందు కూడా కోచ్‌లు, జట్టు మేనేజ్‌మెంట్ నాతో మాట్లాడారు. నన్ను ఆల్‌రౌండర్‌గానే చూస్తామన్నారు. యూపీటీ20 లీగ్, దేశవాళీ క్రికెట్లో వాళ్లు నా బ్యాటింగ్ చూశారు. 24 ఓవర్లు వేయాలి.. అంతే సమానంగా బ్యాటింగ్‌పై దృష్టిసారించాలని స్పష్టమైన సందేశం ఇచ్చారు'' అని విప్రాజ్ పేర్కొన్నాడు.

## వైభవ్ సూర్యవంశీకి 500 ఫోన్‌కాల్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో అరంగేట్రం చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే సంచలనం సృష్టించాడు. ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. గుజరాత్ బౌలింగ్‌ను తుత్తినియలు చేస్తూ కేవలం 35 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఇది ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకం. అలాగే ఐపీఎల్‌లో అతిపిన్న వయసులో సెంచరీ కొట్టిన క్రికెటర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన వైభవ్ 252 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, హాఫ్ సెంచరీ ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సూర్యవంశీ మాట్లాడుతూ.. ఓ ఆసక్తికరమైన అంశాన్ని పంచుకున్నాడు. సెంచరీ సాధించిన తర్వాత తనకు 500 ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపాడు. రాబోయే మ్యాచ్‌లపై దృష్టిపెట్టడానికి ఏకంగా నాలుగు రోజుల పాటు తన ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసినట్లు వెల్లడించాడు. 'నేను గత మూడు, నాలుగు సంవత్సరాలుగా సన్నద్ధమవుతున్నాను. దాని ఫలితాలను కూడా చూశా. ఒకప్పుడు కష్టంగా అనిపించిన విషయాలన్నీ ఇప్పుడు సులభంగా మారాయి. దృష్టికేంద్రీకరించడం ముఖ్యమని నేను గ్రహించాను. జట్టుకు అవసరమైన మేరకు మాత్రమే ఆడాలి. ఈ స్థాయిలో అవసరం లేని పనులు చేయడానికి అస్సలు ప్రయత్నించకూడదు' అని వైభవ్ సూర్యవంశీ అన్నాడు. అలాగే తాను సెంచరీ సాధించిన తర్వాత తనకు వచ్చిన ఫోన్‌కాల్స్ గురించి కూడా మాట్లాడాడు. 'నేను సెంచరీ చేసిన తర్వాత.. నా ఫోన్‌కు ఏకంగా 500 మిస్డ్ కాల్స్ వచ్చాయి. తర్వాత జరిగే మ్యాచుల కోసం సన్నద్ధమవడం కోసం.. నేను నా ఫోన్‌ను ఓ నాలుగు రోజులు స్విచ్ ఆఫ్ చేయాల్సి వచ్చింది. నేను నా కుటుంబ సభ్యులు, కొంతమంది స్నేహితులతో మాత్రమే ఉండటానికి ఎక్కువగా ఆసక్తి చూపుతాను' అని వైభవ్... రాజస్థాన్ రాయల్స్ హెడ్‌కోచ్ ద్రవిడ్‌తో మాట్లాడుతున్న క్రమంలో అన్నాడు. 'ఇది నీకు చాలా గొప్ప సీజన్. చాలా బాగా ఆడావు. ఇలాగే కొనసాగించడానికి ప్రయత్నించు. మరింత శిక్షణ పొందు. కానీ ఒక్క విషయం గుర్తుపెట్టుకో. వచ్చే సీజన్‌లో బౌలర్లందరూ నీకోసం ఓ ప్రత్యేక ప్రణాళికతో వస్తారు. కాబట్టి నువ్వు కూడా దానికి సిద్ధంగా ఉండాలి.



## వార్ 2 టీజర్: ఎన్టీఆర్ ను నరకానికి స్వాగతించిన హృతిక్ రోషన్



యస్ రాజ్ ఫిలింస్ బ్యానర్ లో వస్తోన్న చిత్రం, వార్ 2. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ ఈరోజు విడుదలైంది. ఇంటర్నెట్ అంతటా ఈ టీజర్ విధ్వంసం సృష్టించింది. 1 నిమిషం 34 సెకన్ల నిడివి గల ఈ టీజర్‌ను సూపర్ స్టార్ హృతిక్ రోషన్ X (గతంలో ట్విట్టర్)లో షేర్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ ను వార్ ఫ్రాంచైజీకి స్వాగతించారు. కబీర్ పాత్రలో, హృతిక్ జూనియర్ ఎన్టీఆర్ కు సవాలుతో కూడిన స్వాగతం పలికారు, "అలాగే ఇది ప్రారంభమవుతుంది, ఎన్టీఆర్, సిద్ధంగా ఉండండి, దయకు చోటు లేదు. నరకానికి స్వాగతం. ప్రేమతో, కబీర్. #War2teaser #War2" హృతిక్ రోషన్ మొదట యస్ రాజ్ ఫిలింస్ యొక్క మూడవ స్పై యూనివర్స్ చిత్రం వార్ అనే పేరుతో 2019లో విడుదలైంది. ఈ చిత్రం ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్ గా ఆ సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా అవతరించింది. స్పై ఫ్రాంచైజీ నేపథ్యంలో థ్రిల్, యాక్షన్ తో వార్ 2 కొనసాగుతోంది. ఈసారి జూనియర్ ఎన్టీఆర్ విలన్ గా నటిస్తున్నారు. టీజర్ లో హృతిక్ రోషన్ తన కబీర్ పాత్రను ఎంత పవర్ఫుల్ గా, భయంకరమైన అవతారంలో తిరిగి చూపిస్తున్నారు. ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపే విజువల్స్ తో హృతిక్ రోషన్ తన ప్రతిభను పెంచుతున్నట్లు కనిపిస్తుంది. నటుడు కత్తితో కంచె వేయడం, భారీ కండరపుష్టిని ప్రదర్శించడం, అడ్రినలిన్ పంపింగ్, కార్ ఛేజింగ్ లు, వంటివి కనిపిస్తారు. 2023లో YRF యొక్క టైగర్ 3లో వార్ 2ని ఎండ్ క్రెడిట్ సన్నివేశంగా ప్రకటించారు. హృతిక్ కబీర్ ఎప్పుడూ లేనంత క్రూరంగా మరియు ఘోరంగా తిరిగి వస్తాడని హామీ ఇచ్చిన సన్నివేశం, టీజర్ లో కనిపించే గ్లింప్స్ తో నటుడు ఖచ్చితంగా కొత్త ప్రమాణాలను నెలకొల్పాడు. భారతీయ వినోద పరిశ్రమలో 25వ మైలురాయిని జరుపుకుంటున్న హృతిక్ రోషన్, ఈసారి వార్ 2 తో తన ప్రేక్షకుల ఆసక్తిని రేకెత్తించడానికి మరోసారి సిద్ధంగా ఉన్నాడు. ధూమ్ 2, అగ్నిపథ్, వార్, విక్రమ్ వేద, ఫైటర్ వంటి చిత్రాలతో శాశ్వత ప్రభావాన్ని సృష్టించిన హృతిక్ రోషన్, పెద్ద తెరపై శైలిని నిర్వచించే యాక్షన్ థ్రిల్లర్‌లను, చిరస్మరణీయ పాత్రలను అందించడానికి కట్టుబడి ఉన్నాడు. ఆదిత్య చోప్రా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన వార్ 2 కి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించాడు, అతను మొదటిసారి హృతిక్ రోషన్‌తో కలిసి పని చేస్తున్నాడు. వార్ 2 లో హృతిక్‌తో పాటు జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించారు. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఐశ్వర్య సిందూరం



పహెల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించింది. ఆపరేషన్ సిందూర్ ను ప్రతిబింబిచేలా సిందూరం ధరించి ఫ్రాన్స్ లో జరుగుతున్న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో కనిపించింది ఐశ్వర్య రాయ్. భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సిందూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఇదే క్రమంలో కొన్నినెలలుగా తన విడాకులపై వస్తున్న రూమర్స్‌కు కూడా తన స్టైల్‌లో చెక్ పెట్టారు. భారతీయత ఉట్టిపడేలా తెలుపు రంగు చీర, టిష్యూ డ్రేప్, మెడలో ముత్యాల హారాలు, మెరిసే సిందూరం.. ఇలా సంప్రదాయబద్ధంగా కేన్స్‌లో రెడ్ కార్పెట్‌పై సందడి చేసింది ఐశ్వర్యరాయ్. 51 ఏళ్ల ఐశ్వర్యారాయ్ కోసం మనీష్ మల్హోత్రా చాలా శ్రమించి ఈ డిజైనర్ శారీని రెడీ చేసినట్టు తెలుస్తుంది. ఐష్ ఈ బనారసీ చీరలో తన దేశీగాళ్ లుక్‌ని ప్రదర్శించి అందరి మన్ననలు అందుకుంటుంది. నెటిజన్లు ఆమె అప్పీయరెన్స్, కేన్స్ ఫోటోలపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 51 ఏళ్ల వయస్సులోను ఇంత గ్లామర్ ఎలా మెయింటైన్ చేస్తున్నావు అని అంటున్నారు. ఒక యూజర్ "చాలా కాలం తర్వాత నిన్ను చీరలో చూశాను, నువ్వు చాలా బాగున్నావు" అని రాసుకొచ్చారు.

# కండిషన్స్ అప్లయ్

'మళ్లీ రావే' అనే మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన భామ ఆకాంక్ష సింగ్. అందం..అభినయం బాగా కలిసొచ్చాయి. తొలి సినిమా మంచి విజయం సాధించింది. అటుపై దేవదాస్ చిత్రంలో ఛాన్స్ అందుకుంది. క్లాప్, శివుడు అనే మరో రెండు సినిమాలు కూడా చేసింది. తెలుగులో మాత్రం అమ్మడికి రావాల్సినంత గుర్తింపు రాలేదు. తొలి సినిమా సక్సెస్ అనంతరం స్టార్ లీగ్ లో వేగంగానే చేరుతుందని భావించినా అలా జరగలేదు. మళ్లీ మూడేళ్లకు షష్టిపూర్తి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. ఇందులో డీసెంట్ పాత్రలో కనిపించ బోతుంది. సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. అమ్మడు గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. రొమాంటిక్ సన్నివేశాలంటే అంగీకరించదు. పెదవి ముద్దులు...ఇంటిమేట్ సీన్స్ అంటే నో ఛాన్స్ అంటుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చూజ్ చేసుకుంటుంది. ఈ అమ్మడి కండిషన్ల కారణంగానే ఆఫర్లు రావడం లేదనే టాక్ ఉంది. అందుకే తెలుగులోనే కాదు, హిందీ, తమిళంలోనూ ఆకాంక్ష చాలా అవకాశాలు కోల్పోయిందనే టాక్ ఉంది. షష్టిపూర్తి మూవీ విషయానికి వస్తే ఈ మూవీ మే 30న విడుదల కాబోతోంది. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రలు పోషించగా, రూపేష్, ఆకాంక్ష సింగ్ జంటగా నటించారు. పవన్ ప్రభ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ మూవీని నిర్మించాడు.



## కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో
# విశ్వంభర!



మెగాస్టార్ చిరంజీవి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ విశ్వంభర. చిరు కెరీర్లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా గ్లింప్స్ ను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్-2025 వేదికపై ప్రదర్శించబోతున్నారని తెలుస్తోంది. ఈమేరకు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువయ్యే కంటెంట్ కాబట్టి అంతర్జాతీయస్థాయిలో సినిమాను ప్రమోట్ చేయనున్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన విక్రమ్ రెడ్డి ప్రస్తుతం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.